# అహ్మదియ్యా జమాఅత్ విశ్వాసములు



**రచన**

హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్

ఖలీఫతుల్ మసీహిస్సాని రజియల్లాహు అన్హు

# అహ్మదియ్యా జమాఅత్
# విశ్వాసములు

[క్రీ.శ. 1925 మే నెలలో రచించబడెను]

హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్
ఖలీఫతుల్ మసీహిస్సాని
రజియల్లాహు తఆలా అన్హు

అనువాదము

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

ప్రచురణ

నజారత్ నష్రో ఇషాఅత్

సదర్ అన్జుమన్ అహ్మదియ్యా ఖాదియాన్

# Ahmadiyya Jama'at Vishwasamulu

Telugu Rendering of

## Jamat-e-Ahmadiyya ke Aqaid(Urdu)

Written By

Hazrat Mirza Bashiruddin Mahmood Ahmad [rz]

Khalifatul Masih II

Translated from Urdu into Telugu By

Hafiz Syed Rasool Niyaz

1st Telugu Edition Published in India : 2017

Copies : 1000

Printed at : Fazl-e-Umar Printing Press
Harchowal Road Qadian

Published by : Nazarat Nashr-o-Isha'at,
Sadr Anjuman Ahmadiyya Qadian
Dist: Gurdaspur, Punjab, India,143516

ఇతర వివరాలకు సంప్రదించగలరు

www.ahmadiyyamuslimjamaat.in

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ
نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ

# అహ్మదియ్యా జమాఅత్ విశ్వాసములు

(క్రీ.శ. 1925 మే నెలలో రచించబడెను)

మన విశ్వాసములను దృష్టియందుంచుకొన్నచో మన మతము గురించి మన దృష్టిలో ఒక సంక్షిప్త అవగాహన ఇట్లు కలుగవచ్చును.

## అల్లాహ్ తఆలా

అల్లాహ్ తఆలా యున్నాడు, అతడు ఒక్కడే, పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించబడిన లక్షణములన్నియు అతను కలిగియున్నాడని మేము విశ్వసించెదము.

## దేవదూతలు

దేవదూతలను అల్లాహ్ తఆలా పుట్టించినాడు, వారు మానవులు కారని మేము విశ్వసించెదము. కల్పిత లేదా ఊహాజనికం మాత్రమే కాదు. వారు ఎటువంటి ఉనికి అనగా అల్లాహ్ తఆలా బాహ్య కారణముల చివరి అంకము రూపంలో నిజముగనే వారిని పుట్టించెను. వారు అల్లాహ్ తఆలా ఆదేశానుసారము ప్రపంచ ప్రాణులలో వివిధ దశలు దాటిన తరువాత

వెలువడు ఫలితములను ఫలింపజేయు చర్యలు చేపట్టెదరు. ఆయా ఫలితములను మనము మన కనులతో చూడవచ్చును.

## దైవవాణి

అల్లాహ్ తఆలా తన దాసుల మార్గదర్శనము కొరకు దైవవాణి ద్వారా సంభాషించుచున్నాడని మేము విశ్వసించెదము. ప్రపంచము సృష్టించబడ్డప్పటి నుండి (దీనిని పరిమితం చేయుటకు మేమెలాంటి కారణము పొందడం లేదు. లక్షల, కోట్ల, అరబ్బు సంవత్సరములు కావచ్చును) ప్రపంచ మార్గదర్శనము కొరకు అల్లాహ్ తఆలా తన ప్రత్యేక దాసులతో దైవవాణి ద్వారా సంభాషించుచు వచ్చుచున్నాడు. నేడు సంభాషించుచున్నాడు. రాబోవు కాలములో కూడ సంభాషించును.

## పవిత్ర ఖుర్ఆన్

దైవవాణి అనేక రకాలలో గలదు. వాటిలో ఒకటి శాసనము. అనగా శాసనముతో కూడిన దైవవాణి. మరొకటి వివరణ, మార్గదర్శనము కలిగి యుండును. అనగా శాసనపరమైన దైవివాణి దీని ద్వారా వివరించబడును, దాని నిజమైన భావము తెలుపబడును. నిజమైన దారి వైపు ప్రజల దృష్టి మళ్లించబడును. అది ఈ దైవవాణి పొందిన వ్యక్తి ద్వారా ప్రపంచానికి చెప్పబడవచ్చును లేదా ఇంతకు ముందు దైవవాణి పొందిన వ్యక్తి ద్వారా ప్రపంచానికి చెప్పబడి యుండవచ్చును. ఒక రకమైన దైవవాణి ద్వారా గట్టి నమ్మకము కల్పించబడును. మరో రకమైన దైవవాణి ద్వారా ప్రేమానురాగము తెలిపే ఉద్ధేశము యుండును. మరో రకమైన దైవవాణిచే హెచ్చరించబడును. ఇటువంటి దైవవాణి అవిశ్వాసులు,

అన్యారాధకులకు కూడ లభించవచ్చును. శాసనముతో కూడ దైవవాణి పవిత్ర ఖుర్ఆన్‌తో ముగిసినదని మా విశ్వాసము.

## హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం

శాసనము పొందినవారిలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరివారని, పవిత్ర ఖుర్ఆన్ తరువాత శాసనముతో కూడిన గ్రంథము అవతరించరాదని, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఏదేని క్రొత్త శాసన ఆదేశము జారీ చేసే లేదా రద్దు చేయబడిన ఆదేశమును మరల ప్రపంచములో జారీ చేసే వ్యక్తి అవతరించలేడని మా విశ్వాసము. అనగా శాసనములో పెరుగుదల చేయగల లేదా గత శాసనములోని రద్దు చేయబడిన ఆదేశము క్రొత్త ప్రవక్త ద్వారా జారీ చేసే అవకాశము లేదు.

## దైవ సందేశహరులు అలైహిముస్సలాం

ప్రపంచ మార్గదర్శనము కొరకు సమయానుకూలంగా తన సువార్తవాణికి అర్హులైన, ప్రజలకు ఆదర్శముగా నిలువగల వ్యక్తులకు తన సువార్తవాణి ప్రసాదించి ప్రపంచ మార్గదర్శనము కొరకు అల్లాహ్ తఆలా కొందరి మానవులను పంపును. ఒక్కో సారి వారు శాసనము తీసుకొని ప్రపంచములో అవతరించెదరు. మరొక్కసారి వారు కేవలం మార్గదర్శనము కొరకు మాత్రమే అవతరించెదరు. వారిపై స్వయముగా నూతన ఆదేశముతో కూడిన దైవవాణి అవతరించదు.

## శాసనరహిత సందేశహరులు

రెండవ రకమైన అనగా శాసన రహిత సందేశహరులు పూర్వ శాసనమును వివరించుటకు, తెలుపుటకు అవతరిస్తారని మేము

విశ్వసించెదము. విభేదములు, ఆధ్యాత్మికత నుండి దూరము, అల్లాహ్ తఆలాతో దూరము, దైవభీతి అదృశ్యము, పుణ్యము అంతమై అప్పటి ప్రజలలో శాసన దైవవాణిని సరియైన రీతిలో అర్థము చేసుకొను సామర్థ్యము లేకపోవడం, ఏదేని విషయములో అర్థము తెలుసుకో దలచినచో నాటి అభిప్రాయ భేదముల తీవ్రత వలన ఫలానా భావము సరియైనదని ఏ వ్యక్తికి నమ్మకము, సంతృప్తి కలుగని కాలములో వీరు అవతరిస్తారు. అంతేగాక అల్లాహ్ తఆలా శక్తి ప్రజల దృష్టి నుండి కనుమరుగగును. అతని ఉనికి కథలు, కథనములకే పరిమితమై యుండును. అతని తాజా వైభవములు ప్రపంచములో కనిపించవు. అటువంటి కాలములో అల్లాహ్ తఆలా తరపున పంపబడు ప్రవక్తలకు దైవ శాసనపు నిజమైన వివరణ అల్లాహ్ తఆలా నుండి అందించబడి ప్రజల వరకు చేర్చబడును. తాజా సంకేతములతో అల్లాహ్ తఆలా వైభవము ప్రదర్శించబడును. అప్పుడు ఒక్క పైస విలువ లేని వారసత్వ విశ్వాసము గట్టి నమ్మకపు స్థాయిని పొందును.

## సందేశహరుల అవతరణ

సమాజ సంస్కరణ, సవరణ కొరకు అవసరమున్న ప్రతి సందర్భమున అల్లాహ్ తఆలా తన సందేశహరులను పంపునని మేము విశ్వసించెదము. అదే విధముగా నేటి కాలము గురించి పవిత్ర ఖుర్ఆన్, హదీసులలో ప్రత్యేకంగా ఇట్లు భవిష్యవాణి గలదు. అనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధన కాగితములకు పరిమితమై ప్రజల హృదయముల నుండి మాయమైపోవును, విశ్వాసము, నమ్మకము కృతికా నక్షత్రమునకు చేరును. అప్పుడు పవిత్ర ఖుర్ఆన్ వాస్తవ బోధనను ప్రజలకు వివరించి వారి విశ్వాసములకు తాజాదనము ప్రసాదించుటకు

వారి (సల్లల్లాహు అలైహి వసల్లం) సమాజము నుండే ఒక వ్యక్తి ప్రత్యక్ష్యమగునని మేము నమ్ముతాము.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

పైన తెలుపబడిన ఆ వాగ్దత్త అవతరించారని మా విశ్వాసము. వారి పేరు మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన మార్గదర్శనము, వారి కంటే పూర్వపు సందేశహరుల భవిష్యవాణీల ప్రకారము వారే మసీహ్ మౌవూద్ అని మేము నమ్ముచున్నాము. అల్లాహ్ తఆలా వారి ద్వారనే క్రైస్తవమును ముక్కలు ముక్కలు చేయును. వీరే మహ్ది మౌవూద్. అల్లాహ్ తఆలా వీరి ద్వారనే ముస్లిములను సంస్కరించదలచెను. వీరే శ్రీ కృష్ణులు, విభిన్న జాతులలో అవతరించిన ఇతర సత్యవంతులకు కూడ ప్రతి రూపులు. ఆయా నామముల ద్వారా ఆయా జాతులను వారు ఇస్లాం వైపు ఆహ్వానించవలసి యున్నది. అల్లాహ్ తఆలా వారి ద్వారనే ప్రచారమును సంపూర్ణము చేయవలసి యున్నది. దానిని వారు చేయుచున్నారు.

## అవతార పురుషున్ని విశ్వసించుట

అల్లాహ్ తఆలా తరపున అవతరించే వ్యక్తిని విశ్వసించుట, అతనికి సహకరించుట, అతని జమాఅత్ (సంఘము) లో చేరుట అనివార్యమని మా విశ్వాసము. లేనిచో ఏ ఉద్ధేశము కొరకు అవతార పురుషులు అవతరిస్తారో ఆ ఉద్ధేశము నెరవేరదు. ఒక సందేశహరునికి అప్పటి పెద్ద పెద్ద వ్యక్తులచే వ్యతిరేకత ఎదురుకావడం తప్పనిసరని పవిత్ర ఖుర్ఆన్ ద్వారా స్పష్టమగును. అల్లాహ్ తఆలా పంపిన అవతారుల జమాఅత్ (సంఘము) లో చేరవలసిన అవసరం లేనిచో ఒక అనవసర విషయము

కొరకు మొత్తం ప్రపంచ వ్యతిరేకతను ఎదుర్కోవలసిన అవసరం అతనికేమిటి ? ఆ అవతారునికి సహకరించనిదే అల్లాహ్ తఆలా ప్రీతిని పొందలేమని ప్రపంచము భావించినప్పుడే ఒక జమాఅత్ ఈ ఉద్దేశముతో వెన్నంటు నిలబడి అతని కార్యమును ప్రపంచములో వ్యాపింపజేయును. అప్పుడే అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ఇంతకు మించి ఎదురుకాని ప్రపంచ కఠిన వ్యతిరేకతను భరించుటకు వారు సిద్ధమైతారు.

## దుఆ (ప్రార్థన)

దుఆలను (అనగా ప్రార్థనలను) అల్లాహ్ తఆలా ఆమోదిస్తాడని మేము విశ్వసించెదము.

## ఫలితము, శిక్ష

మానవుడు మృతి చెందినప్పుడు అతని కర్మల ప్రకారము అతనితో వ్యవహరించబడునని మేము విశ్వసించెదము. ఈ మట్టి సమాధి కాక సమాధి కాలము అనబడు ఒక ప్రత్యేక స్థానములో మృతులు వుంచబడుదురు. ఈ సమాధి కాలము అంతమైన తరువాత ఫలితము లేదా శిక్ష ఇవ్వబడును. అప్పుడు అసలు ప్రళయ కాలము ప్రారంభమగును.

## దైవ కరుణ

అల్లాహ్ తఆలా కరుణ తమ సకల లక్షణములతో తన ప్రభావమును బహిర్గతపరచునని మా నమ్మకము. అతని ఆ అత్యంత గొప్ప కరుణనకు అనుగుణంగా ఎంతటి పాపము, దుష్టత్వము, నేరము, అవిశ్వాసము, అన్యారాధన, నాస్తికములో మునిగి తేలినను అల్లాహ్ తఆలా అద్వితీయ కరుణ మానవులందరిని ఆవహించుకొనును. మానవుని పుట్టుక సమయములో అల్లాహ్ తఆలా అతనితో పలికిన وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْإِنْسَ إِلَّا لِيَعْبُدُوْنِ

(అజ్జారియాత్:57) మాట పూర్తి అగును. అనంతరం మానవులందరు అతని దాసులు, అతని ఆరాధకులగుదురు. ప్రతి వ్యక్తి తన స్థాయిని బట్టి ఫలితము పొందును. ఎవరి పుణ్యము వృథా కాదు. ఎవరి పాపము వృథా కాదు. తుదకు నరకమును అంతము చేయుచున్నప్పుడు శిక్ష ఎలా అనబడునని భావించువారు మూర్ఖులు. ప్రపంచములో ప్రతి రోజు ప్రజలకు శిక్ష లభించును. అనంతరం వారు విడుదల కూడ అవుతారు. కాని అది శిక్షే అనబడును. నరకపు శిక్ష ఎంత సుదీర్ఘమై యుండుననగా దానిని ఊహించినచో హృదయము కంపించును. అల్లాహ్ తఆలా దానిని పవిత్ర ఖుర్‌ఆన్‌లో అబద్ (శాశ్వతము) అను పదముతో ఉచ్ఛరించెను. అనగా అది అంతము కాదని భావించవలెను. ఇంత సుదీర్ఘ శిక్షను భరించు వారెవరుందురు. తమ సోదరులు అల్లాహ్ తఆలా సామీప్య మైదానములో పరుగెత్తుచుండగా, క్షణాల్లో ఆధ్యాత్మికతలో ప్రగతి చెందుచుండగా అల్లాహ్ తఆలా ఈ అవిధేయుడు నరకాగ్నిలో దహనమగుచు తన పాపపు ఆత్మను పరిశుద్ధము చేసుకొనుట కంటే పెద్ద శిక్ష ఇంకేమి యుండును. అశ్వముపై స్వారీ చేయు వ్యక్తిని ఆపి కొంత సమయము తరువాత విడిచి పెట్టినచో అతనికి ఎంత బాధ కలుగునో అతన్ని అడుగవచ్చును.

## అల్లాహ్ తఆలా దర్శనము

మానవుని ఆత్మ క్రమేణ అభివృద్ధి చెందుచు తుదకు ప్రస్తుత శక్తుల కంటే గొప్ప శక్తులు లభించే దశకు చేరుకొనును. అప్పుడు అతనొక నూతన ఉనికిగా మారును. కాని శరీరముతో మడిపడియున్న ఈ ఆత్మయే అభివృద్ధి చెందినందున ఈ ప్రపంచములో కలిగియున్న పేరే దానికి యుండును. ఆపై అల్లాహ్ తఆలా వైభవమును దర్శించు అర్హతను ఆత్మ పొందును. అది వాస్తవ దర్శనము కాకున్నను ప్రపంచపరంగా చూచినచో

దానిని నిజమైన దర్శనమని అనవచ్చును. కనుక దర్శన ప్రక్రియలో ఈ ప్రపంచము ఒక తెరను పోలియుండును.

## ప్రవక్తృత్వము, దైవవాణి పరంపర నేటికి కొనసాగుచున్నది

ఈ విషయములో ఇతరులకు మాకు మధ్య విభేదము గలదు. యూదులకు మాత్రమే ప్రవక్తృత్వ పరంపర కేటాయించినట్లు ప్రజలు భావిస్తారు. పవిత్ర ఖుర్ఆన్‌లో చాలా సూక్తులు యున్నను ఇతర జాతులన్ని అల్లాహ్ తఆలా అతని ప్రవక్తలతో లబ్ధి పొందలేదని అంటారు. ఈ ప్రజలకు మాకు మధ్య గల మరో విభేదమేమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అల్లాహ్ తఆలా అన్ని రకాల దైవవాణీలను నిలిపివేశాడని వారి అభిప్రాయము. వాస్తవానికి శాసనముతో కూడిన దైవవాణి తప్ప ఇతర దైవవాణిని నిలిపి వేయుటకు ఎలాంటి కారణము లేదు. శాసనపరమైన దైవవాణి పరిపూర్ణమైనచో మార్గదర్శన దైవవాణి, వివరణాత్మక దైవవాణి అవసరము మిగిలి యుండడమే కాక దాని అవసరము మరింత పెరుగును. ఎందుకనగా శాసన దైవవాణి వచ్చే అవకాశమున్నచో గత శాసనము కనుమరుగైపోవుటలో ఇబ్బందు లేమియును లేవు. కాని శాసనముతో కూడిన దైవవాణి ముగిసినచో దానిని వివరించవలసిన అవసరమెంతో యుండును. లేనిచో మార్గదర్శనమునకు ఎలాంటి అవకాశము యుండదు. మానవులు వివరింతురని చెప్పినచో దీనికి సమాధానమేమనగా వారి విశ్లేణలలో ఎంత విభేదముండుననగా ఒక్కొక్క విశ్లేషణలో 20, 20 విరుద్ధ భావార్థములు ప్రస్తావించబడును. దైవవాణి గట్టి నమ్మకము కొరకు అవతరించును. ధార్మిక విషయములలో కూడ సందేహము, అనుమానము

మిగిలియున్నచో మోక్షము ఎలా లభించును ?

## ముహమ్మదీయ సమాజములో ప్రవక్తల పరంపర

మాకు ఇతర ప్రజల మధ్య గల మరో విభేదమేమనగా ఇప్పుడు సంస్కరణ కొరకు మూసా అలైహిస్సలాం సమాజములోని మసీహ్ ఆకాశము నుండి పంపబడుదురని వారు భావిస్తారు. కాని మేము వాదించునది ఏమనగా బయటి నుండి ఒక వ్యక్తిని తెప్పించుకొనుటలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అవమానము జరుగును. ఎందుకనగా వాస్తవానికి వారి శిష్యులు, వారి ద్వారనే ప్రయోజనము పొందిన వ్యక్తి ఈ సమాజమును సంస్కరించు విధిని నిర్వర్తించగల సామర్థ్యము కలిగి యున్నప్పుడు బయటి నుండి మరో వ్యక్తిని తీసుకరావలసిన అవసరమేమున్నది. యదార్థమేమనగా ప్రస్థుతం అటువంటి ఏ వ్యక్తి రావలసిన అవసరం లేదు. ఈ ధర్మము, మతము సంపూర్ణమైనది. కనుక ముహమ్మదీయ సమాజమునకు చెందని ప్రవక్త అవసరం ప్రస్థుతం లేదు.

## సంస్కరణ అవసరము

మాకు ఇతరలకు మధ్య గల మరో విభేదమేమనగా ప్రవక్తల అవతరణ కేవలం శాసనమును తీసుకరావడం కొరకు కాదు. దైవ శాసన నిజమైన విశ్లేషణను వివరించి గట్టి నమ్మకము కలిగించుట, తాము ఆదర్శముగా నిలిచి ప్రజల సంస్కరణ కార్యమును చేపట్టుట కూడ ప్రవక్తల బాధ్యత. కేవలం శాసనము లభించడంతో ఈ అవసరము పూర్తి కాదు. ముహమ్మదీయ సమాజములో ఎలాంటి పీడనము ఉత్పన్నం కాని స్థితిలో మాత్రమే హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మరొక ప్రవక్త అవసరం లేకుండా పోయేది. కాని ఒక వ్యక్తి ఏమాత్రం

కనులు తెరిచి చూచినా నలు వైపుల అతనికి పీడనమే పీడనము కనిపించును. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనంతరం వ్యాధి ఏర్పడును కాని ఎలాంటి వైద్యుని అవసరం లేదని వాదించేవారు ఎంతో మూర్ఖులు. వ్యాధి సోకే అవకాశమున్నచో వైద్యుడు కూడ తప్పక వచ్చును. వైద్యుని అవకాశము లేనిచో వ్యాధి కూడ సోకకూడదు. కాని ముస్లిముల మత, ప్రవర్తనల, ఆధ్యాత్మిక పరమైన బలహీనతలు ఎంతగా ప్రబలినవనగా అవి నేడు అంధులకు కూడ కనిపించుచున్నవి.

## పవిత్ర ఖుర్ఆన్ విజ్ఞానములు

ఇతరులకు మాకు మధ్య గల మరో విభేదమేమనగా పవిత్ర ఖుర్ఆన్ తమ విజ్ఞానములు, భావములను సదా బహిర్గతపరచు చుండును. కాని విజ్ఞానములన్నియు గత ప్రజలపైనే అంతమైపోయాయని, ఈ దైవవాణి نعوذباللہ (అల్లాహ్ క్షమించుగాక) అస్థి పంజరము వలె మారినదని మా వ్యతిరేకులు వాదిస్తారు. ప్రపంచములో వివిధ అధునాతన విద్యలు వెలువడవచ్చును. కాని అల్లాహ్ తఆలా వాణి నుండి ఎలాంటి క్రొత్త విషయము వెలువడదని వాదించుట ఆశ్చర్యకరం.

## అల్లాహ్ తఆలా దుఆ (ప్రార్థన)లను వినును

అల్లాహ్ తఆలా విశ్వాసుల దుఆ (ప్రార్థన) లను వింటాడని మేము గట్టిగా నమ్ముతాము. కాని వీరు ఈ విషయములను అపహాస్యము చేయుచున్నారు.

## అద్భుతములు

పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా తెలిపిన నిబంధనల ప్రకారము అతడు శక్తివంతమైన అద్భుతములను నేడు కూడ ప్రత్యక్ష్యపరుస్తాడని

మేము నమ్ముతాము. కాని మా వ్యతిరేకులు ఈ విషయములో రెండు వర్గములలో చీలిపోయారు. ఇంతటి విద్యా కాలములో ఇటువంటి విషయములు మాట్లాడకూడదని ఒక వర్గము వాదించును. అల్లాహ్ తఆలా నియమించిన తన చట్టములకు విరుద్ధముగా, తన సాంప్రదాయమునకు వ్యతిరేకంగా తాను నడుచుకున్నప్పుడు మాత్రమే ఇటువంటి శక్తిని ప్రదర్శించవచ్చునని రెండవ వర్గము వాదించును. నేనిలా చేయనని అల్లాహ్ తఆలా స్పష్టము చేసిన విషయములలో మాత్రమే వారిటువంటి అద్భుతములను తిలకించదలచిరి. అల్లాహ్ తఆలా సర్వశక్తిమంతుడైనందున అబద్ధము చెప్పవచ్చునను మాటలు (نعوذبالله) విద్యాంసులనబడు వీరు మాట్లాడుతారు. అబద్ధము చెప్పుట బలహీనతకు నిదర్శనమని వారు అర్థము చేసుకోరు. పైగా వారి దృష్టిలో అతడు బలహీనుడైనందున అతడు సర్వశక్తిమంతుడు కాడని, అతని శక్తికి ఒక విచిత్రమైన ఆధారమును వారు ప్రవేశపెట్టెదరు.

## ఇస్లాం అభివృద్ధి

ఇదే విధముగా ఇతరులకు మాకు మధ్య గల మరో విభేదమేమనగా అల్లాహ్ తఆలా ముస్లిములను వీడినాడు. ప్రస్థుతం ఇస్లాంను మరచిపోయినందున శాసనము, అతని మార్గదర్శనమును అనుసరించకుండా అభివృద్ధి చెందు మార్గములను అన్వేషించుటకు కృషి చేయవలసిన అవసరమున్నదని వీరు అవివేకముతో భావించుచున్నారు. అల్లాహ్ తఆలాయే మొదట ఇస్లాంను స్థాపించెను, ఇప్పుడు కూడ అతడే ఇస్లాంకు పూర్వ వైభవము ప్రసాదించునని మేము నమ్ముతాము. అతని వాగ్దానముల పట్ల మాకెలాంటి నిరాశ లేదు.

## మరణము తరువాతి జీవితము

మరణము తరువాతి జీవితము గురించి మాకు వారికి మధ్య విభేదము గలదు. ఆ జీవితములో మానవుడు నూతన శక్తులతో జీవము పోసుకొనునని మేము నమ్ముతాము. ఈ ఆత్మ, ఈ మానవ కణముల నుండే ప్రగతి చెంది అతడు అట్టి స్థితిని పొందును. కాని ఈ కణములు, ఇదే శరీరము అక్కడికి వెళ్లదు. ఈ నమ్మకము వలన మేము శరీరములను ఏకము చేయు విశ్వాసమును నమ్మడం లేదని మా వ్యతిరేకుల అభిప్రాయము.

## స్వర్గములోని వరములు

ఇతరులకు మాకు మధ్య గల మరో విభేదమేమనగా పవిత్ర ఖుర్ఆన్‌లో తెలిపిన విధముగనే స్వర్గములోని వరములు ప్రత్యక్షమగునని మేము నమ్ముతాము. అందుకే ఈ ప్రపంచ పదార్థములు ఆ పరలోకములో యుండవని మేము నమ్ముతాము. కనుక ఏ గట్టి పదార్థములు ఇక్కడ యున్నవో అటువంటి గట్టి పదార్థములు అక్కడ యుండవు. ఈ విశ్వాసము వలన మేము స్వర్గమును నిరాకరించుచున్నామని మా వ్యతిరేకులు వాదిస్తారు.

## నరకము

నరకము ఒక అగ్ని అని మేము నమ్ముతాము. కాని అది ఈ ప్రపంచములోని అగ్ని వలె యుండదు, ఈ అగ్ని కంటే ఎన్నో రకాలుగా భిన్నముగా యుండునని కూడ మేము నమ్ముతాము. అది తన కఠినత్వములో దీని కంటే చాలా రెట్లు అధికం. అది మానవుని హృదయమును పరిశుద్ధము చేయగలదు. ఈ విశ్వాసము వలన మేము

నరకమును నిరాకరించుచున్నామని మా వ్యతిరేకులు వాదిస్తారు.

## శాశ్వత శిక్ష

మానవులు తమ శిక్షను అనుభవించి అల్లాహ్ తఆలా వరములను పొందుటకు అర్హత సాధించి తుదకు నరకము నుండి మోక్షము పొంది స్వర్గములో ప్రవేశము పొందుతారని మేము నమ్ముతాము. అంతిమంగా వారు అల్లాహ్ తఆలా వరమునకు వారసులగుదురు. ఈ విశ్వాసము వలన మేము శాశ్వత శిక్షను నిరాకరించుచున్నామని మా వ్యతిరేకులు వాదిస్తారు. అల్లాహ్ తఆలా కరుణను వీడి వారి శాశ్వత శిక్షను ఏమి చేయాలో మాకు అంతు బట్టడం లేదు.

## పవిత్ర ఖుర్ఆన్ విశ్లేషణ

మాకు ఇతరులకు మధ్య గల ప్రాథమిక విషయములివి. పవిత్ర ఖుర్ఆన్ సూక్తుల విశ్లేషణలో ఈ సూత్రములకనుగుణంగా వారికి మాకు మధ్య చాలా పెద్ద అంతరము ఏర్పడును. వారు తమ ఆత్మ శూన్యతతో పవిత్ర ఖుర్ఆన్ భావములు తెలుపుతారు. కాని మేము పవిత్ర ఖుర్ఆన్ భావములను దైవవాణికి అనుగుణంగా వెల్లడిస్తాము.

*(అల్ ఫజల్ 14 మే 1925)*

# పదకోశము

**1) సల్లల్లాహు అలైహి వసల్లం:**

అర్థము-అల్లాహ్ తఆలా వారిని కరుణించి శాంతి కలిగించుగాక!

ఈ పదములు కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు మాత్రమే పలుకుతారు.

**2) అలైహిస్సలాం లేదా అలైహిస్సలాతు వస్సలాం:**

అర్థము-వారికి శాంతి కలుగుగాక! లేదా వారికి శాంతి, కరుణ కలుగుగాక! దీని బహువచనము అలైహిముస్సలాం.

ఈ పదములు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మిగతా ప్రవక్తలందరి కొరకు పలుకుతారు.

**3) రజియల్లాహు అన్హు:**

అర్థము-అల్లాహ్ తఆలా వారితో రాజీ పడెను. బహువచనమైనచో అన్హుమ్ అందురు.

ఈ పదములు ప్రవక్తలను స్వయముగా దర్శించి వారిని విశ్వసించిన అనుచరుల (సహాబాల) కొరకు పలుకుతారు.

**4) రహిమల్లాహు అన్హు:**

అర్థము-అల్లాహ్ తఆలా వారిపై దయ చూపెను. బహు వచనమైనచో అన్హుమ్ అందురు.

ఈ పదములు ప్రవక్తలను స్వయముగా దర్శించని సత్యవంతుల కొరకు పలుకుతారు.

✸✸✸